# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు : 12
PAGES


## నేడు ఆదిలాబాద్‌కు హరీశ్‌రావు

- ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్న మంత్రి
- ఉట్నూర్, ఆదిలాబాద్‌లో బహిరంగ సభలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన బీఆర్‌ఎస్ అభ్యర్థులు
- భారీ జనసమీకరణపై దృష్టి
- శ్రేణుల్లో మరింత జోష్



.. వివరాలు 4లో

**ఆదిలాబాద్ జిల్లాలో** రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి టీ హరీశ్‌రావు శనివారం పర్యటించనున్నారు.రెండు చోట్ల జరిగే బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచార సభల్లో ఆయన పాల్గొననున్నారు. ఉట్నూర్‌లో ఉదయం 10 గంటలకు, ఆదిలాబాద్‌లో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే బహిరంగ సభలకు హాజరవుతారు. పదేళ్లలో చేసిన అభివృద్ధితో పాటు పార్టీ మ్యానిఫెస్టోపై మాట్లాడనున్నారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల అభ్యర్థులు జోగు రామన్న, అనిల్ జాదవ్, జాన్సన్ నాయక్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి సభ విజయవంతం చేయడం ద్వారా శ్రేణుల్లో జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు.

*- ఆదిలాబాద్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ)*

## ‘హస్త’వ్యస్తం

### ఉమ్మడి ఆదిలాబాద్‌లో 9 స్థానాలకు అభ్యర్థుల ప్రకటన

- మొన్న మూడు, నిన్న ఆరు స్థానాలు..
- చెన్నూర్ నియోజకవర్గం సీపీఐకే..?
- నిరాశలో మిగిలిన ఆశావహులు
- అంతర్గత కుమ్ములాటలతో పరిస్థితి అగమ్యగోచరం
- బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమైందంటున్న ప్రజలు

..7లో

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో** కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ‘హస్త’వ్యస్తంగా మారింది. మొదటి, రెండు విడుతల్లో విడుదల చేసిన జాబితాలో 9 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయగా, అసమ్మతి సెగలతో అట్టుడికిపోతున్నది. ఆయాచోట్ల టికెట్లు ఆశించిన వారికి హ్యాండివ్వగా, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని జనాల్లోకి వెళ్తామంటూ వారంతా వాపోతున్నట్లు తెలుస్తున్నది. ఉన్నఫలంగా వీరెవరూ పార్టీకి సహకరించే అవకాశం లేదు. ఇక పొత్తుల్లో భాగంగా చెన్నూర్ టికెట్‌ను సీపీఐకి కేటాయించగా, ఇక్కడ బీఆర్‌ఎస్ గెలుపు నల్లేరుమీద నడక కానున్నది. ఇక మిగతా చోట్ల అంతర్గత కుమ్ములాటలతో ఆ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారగా, ‘కారు’ గెలుపు దాదాపు ఖాయమైందన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్నది.

*- మంచిర్యాల, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*





మందమర్రిలో ప్రచారంలో భాగంగా నృత్యం చేస్తున్న మహిళలతో మాట్లాడుతున్న చెన్నూర్ అభ్యర్థి బాల్క సుమన్

..4లో

మందమర్రిలో ఐరన్ చేస్తూ..

## ఔర్ ఏక్ దక్కా.. కేసీఆర్ పక్కా..

- చెన్నూర్ ప్రగతి ప్రదాత సీఎం కేసీఆర్
- అభివృద్ధి యజ్ఞం ఇలాగే కొనసాగాలంటే మరోసారి గులాబీ జెండా ఎగరాల్సిందే
- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోకు అనూహ్య స్పందన
- ఇవ్వని హామీలు సైతం నెరవేర్చిన ఘనత మాదే
- విప్ బాల్క సుమన్
- మందమర్రి పంచముఖ ఆంజనేయస్వామికి పూజలు చేసి ప్రచారం మొదలు
- వార్డుల్లో తిరిగి ఓట్లు అడిగిన బీఆర్‌ఎస్ అభ్యర్థి
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**“ఔర్ ఏక్ దక్కా.. కేసీఆర్ పక్కా..** ఈ నినాదంతో ముందుకెళ్లి మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించుకోవాలి. గతంలో ఇక్కడ మంత్రులు, ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణ వచ్చాక ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో ఈ ప్రాంతం బాగుపడ్డది. చెన్నూర్‌ను ప్రగతి పథంలో నడిపించి ఆదర్శంగా నిలిపారు. ఈ యజ్ఞం ఇలాగే కొనసాగాలంటే మరోసారి గులాబీ జెండా తప్పక ఎగరేయాలి. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోకు అనూహ్య స్పందన వస్తున్నది. దీనిని కచ్చితంగా అమలు చేసి తీరుతాం. ఇచ్చిని హామీలతో పాటు ఇవ్వని హామీలు సైతం నెరవేర్చిన ఘనత మాదే. ఈ పదేళ్లలో సాధించిన ప్రగతిని చూసి ఓటేయాలి.’’ అని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ పేర్కొన్నారు. శుక్రవారం మందమర్రిలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. వాడ వాడలా తిరిగి ఓట్లు అభ్యర్థించారు. వచ్చేనెల 7న సీఎం కేసీఆర్ పర్యటించనున్న నేపథ్యంలో ఆయన ఏర్పాట్లు పరిశీలించారు.

*- మంచిర్యాల, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

## పోరుగడ్డలో ప్రగతి పరుగులు

### పదేళ్లలో జోడేఘాట్ రూపురేఖలు మార్చిన తెలంగాణ ప్రభుత్వం

- స్వరాష్ట్రంలో ఆదివాసుల ఆశయాలు సాకారం
- గిరి పల్లెలకు మిషన్ భగీరథ నీరు
- డబుల్ బెడ్ రూం ఇండ్లతో నెరవేరిన కల
- రూ. 15.70 కోట్లతో హట్టి నుంచి డబుల్ రోడ్డు
- 11,753 మంది రైతులకు 47,130 ఎకరాల పోడు పట్టాలు పంపిణీ
- బాబేఝరికి సోలార్ వెలుగులు
- రూ. 25 కోట్లతో భీం స్మారక చిహ్నం, మ్యూజియం
- నేడు కుమ్రం భీం వర్ధంతి
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రజా దర్బార్ రద్దు

..2లో

**కుమ్రం భీం పురిటిగడ్డ జోడేఘాట్** స్వరాష్ట్రంలో ప్రగతి బాట పట్టింది. సమైక్య పాలకుల పట్టింపులేని తనంతో అభివృద్ధికి నోచుకోని పోరుపల్లెలు.. నేడు బీఆర్‌ఎస్ సర్కారు ప్రత్యేక చొరవతో రూపురేఖలు మార్చుకొని ఆదర్శంగా నిలుస్తున్నాయి. 2014లో వీరుడి వర్ధంతికి హాజరైన సీఎం కేసీఆర్.. జోడెఘాట్ సాక్షిగా ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేర్చగా, గిరిజనుల కలలు సాకారమయ్యాయి. అడవిబిడ్డలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, పోడు పట్టాలందించగా దశాబ్దాల సమస్యలు తొలగిపోయాయి. రూ. 15.70 కోట్లతో హట్టి నుంచి డబుల్ రోడ్డు నిర్మించగా, ‘దారి’ద్ర్యం పోయి రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. రూ. 25 కోట్లతో స్మారక చిహ్నంతో పాటు మ్యూజియం నిర్మించగా, పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. నేడు కుమ్రం భీం వర్ధంతి సందర్భంగా ‘నమస్తే తెలంగాణ’ ప్రత్యేక కథనం..

*- కుమ్రం భీం ఆసిఫాబాద్ (నమస్తే తెలంగాణ)/కెరమెరి, అక్టోబర్ 27*

